ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 13 | మార్చి | 2025 | పేజీలు : 18



# కళ్యాణం...కమనీయం



ఘనంగా జుగులు

వేంకటేశుని కళ్యాణ ఉత్సవం

చిల్పూర్ గుట్ట

ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

మాజీ ఉప ముఖ్యమంత్రి,

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

3 లో

గాలికి వదిలేసిన నర్సరీలు...

## వృక్షాలుగా మారిన మొక్కలు



- సరైన నిర్వహణ లేక అడవిని తలపిస్తున్న నర్సరీలు
- వృక్షాలుగా మారిన మొక్కలు
- లక్షల ప్రభుత్వ ధనం వృథా
- లాలు తండా, కోమటిపల్లి సెంట్రల్ నర్సరీలపై అటవీ అధికారుల పర్యవేక్షణ లోపం
- సస్పెండ్ అయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తీరు మారని వైనం
- తిరిగి అదే స్థానంలో విధుల్లోకి చేరిన బీట్ ఆఫీసర్ పై పలు అనుమానాలు

6 లో



# కుదరని ముహూర్తం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య: అధికార కాంగ్రెస్ పార్టీ లో పదవుల పంపకం ముందుకు సాగడం లేదు. రేపు మాపు అంటూ రోజులు వెల్లదీస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. నామినేటెడ్, పార్టీ పదవుల పై ఉమ్మడి జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నేతలు, నాయకులు గంపెడా శలు పెట్టుకున్నారు. రోజులు గడిచిన కొద్ది పదవులకు డిమాండ్ పెరుగుతోంది. కింద స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పదవులు, వాటి ఆమోదానికి ఇతర అంశాలు ముడి పడి ఉండటంతో పదవుల పంపకం ప్రక్రియ ముందుకు

మిగతా 2లో..

- పదవుల కోసం ఎదురు చూపులు!
- ఖాళీగా పలు నామినేటెడ్ పదవులు
- ఇంకా మొదలు కాని పీసీసీ కార్యవర్గం
- నేతల తీరు పై ఆశావహులు, కేడర్ అసంతృప్తి

చిన్న తిరుపతి పై

## చిన్న చూపు తగునా



స్వామి వారి కళ్యాణం నాటికి కూడా

ఏర్పాటు చెయ్యని ధర్మకర్తల మండలి

అలసత్వంతో వెనుకబడుతున్న

వెంకన్న ఆలయ అభివృద్ధి

మారిన ప్రభుత్వంతో మార్పు

కనపడేనా అని విమర్శలు

నేటి నుండి ప్రారంభమైన శ్రీ

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

2 లో

మాంసం కూర వండలేదని

## భార్యను కడతేర్చిన భర్త

ఘర్షణకు దారితీసిన ఇరువురి మధ్య వాగ్వాదం

సీరోల్ మండలం లో వెలుగుచూసిన ఘటన

మరిపెడ సీఐ రాజ్ కుమార్

6 లో



బెటాలియన్ ఎస్ఐకి గ్రూప్ 2లో

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్

7 లో





## ఉద్యమ ద్రోహులకు సద్దులు కట్టిన రేవంత్ , నాయినిలు

- ఉద్యమ నాయకుడు హరీష్ రావు గురించి మాట్లాడడం సిగ్గుచేటు
- 15 నెలల్లోనే ప్రజల్లో ఎమ్మెల్యేలు తిరగలేకపోతున్నారు
- రాజేందర్ రెడ్డి చిల్లర మాటలు మానుకో
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతికి కీలక సూత్రధారులు ఎవరో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకో
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

2 లో

# కుదరని ముహూర్తం

మొదటి పేజీ తరువాయి..

సాగడం లేదని పార్టీ నేతలు వాపోతున్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పీఏసీ సమావేశంలో పార్టీ పదవులు, నామినేటెడ్ పద వులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. దానికి అనుగుణంగా పదవుల పంపకం పై కసరత్తు చేసి తమకు జాబితా ఇస్తే వెంటనే అమోది స్తామని ప్రకటించారని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. పీఏసి సమావేశం జరిగి రోజులు గడుస్తున్న భర్తీ మాత్రం ముందుకు సాగలేదు. పీసీసీ కార్యవర్గం భర్తీ పూర్తయింది. ఒకట్రెండు రోజుల్లో ఆదేశాలు వస్తయని లీకులు ఇచ్చిన నేటికి ముహూర్తం కుదరలేదు. పీసీసీ కార్యవర్గం , ఆ తరువాతే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తారని అంచనా వేసినా అందుకు అనుగుణంగా కసరత్తు చేశారు. తీరా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న దీపాదాస్ మున్షిని ఇటీవల అధి ష్టానం తొలగించిన విషయం తెలిసిందే. ఆమె స్థానం లో ఆ పార్టీ సీనియర్ నేత మీనాక్షి నటరాజ్ నియమించడం ఆమె రాష్ట్రానికి చేరుకోవడంతో పార్టీ,నామినేటెడ్ పదవులు ఇస్తారా.. ఆపుతారా అనే చర్చ పార్టీ నేతల మధ్య కొనసాగుతుంది.

### కుదరని ముహూర్తం...

పీసీసీ కార్యవర్గం లో వర్కింగ్ ప్రెసిడెంట్ల పై కసరత్తు కొలిక్కి వచ్చినట్లే వచ్చి ఆగిపోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పీసీసీ కార్యవర్గం పూర్త యితే జిల్లాలు, సామాజిక వర్గాల వారీగా నామినేటెడ్ పోస్టుల భర్తీ జరిగే చాన్స్ ఉంటుందని పార్టీ నేతల అభిప్రాయపడుతున్నారు. పార్టీ అధికారం లోకి వచ్చి ఏడాది దాటింది. మొదటి దఫా పోస్టులు భర్తీ చేయగా పార్లమెంట్ ఎన్నికల తరువాత వారంతా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత ఒకటి రెండు పోస్టులను భర్తీ చేశారు. కానీ పెద్ద ఎత్తున భర్తీ జరగలేదు. ఫలి తంగా అనేక నామినేటెడ్ పోస్టుల భర్తీ జరగలేదు. పోస్టుల భర్తీ పూర్తయితే ఇన్నాళ్లూ తాము పడిన కష్టానికి గుర్తింపు లభించినట్లు అవుతుందని కేడర్ భావిస్తోంది. కానీ ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. కేడర్ , పార్టీ నేతలకు మధ్య సమన్వయం కుదరకపోవడం,సామాజిక జిల్లా సమీకరణాలు సెట్ కాకపోవడం , ఎవరికి వారు తాము చెప్పిన వారికే పదవులు దక్కాలి , మేం చెబితే ఇవ్వారా , అనే ధోరణి లో పట్టుబట్టడం వలన సమీ కరణాలు సెట్ కాక పదవుల భర్తీ ముందుకు సాగడం లేదనే వ్యాఖ్యలు పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీ కేడర్ తీవ్ర అసంతృప్తితో ఉందని సమాచారం. ముఖ్య నేతలు తమ వరకు వచ్చే సరికి జాప్యం చేస్తున్నారని నేతలు బావిస్తున్నారు. పదవుల భర్తీ జరిగేలా చూడాలని పార్టీ నేతలు కోరుతున్నారు.



## ఇనుపరాతి గుట్ట భూముల పై అధికారులతో కలెక్టర్ సమీక్ష



హనుమకొండ, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మం డలంలోని ముప్పారం , దేవునూరు గ్రామాల్లో విస్తరించి ఉన్న ఇనుప రాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్ అధికారులు గుర్తించిన వ్యవసాయ పట్టాభూముల పై జిల్లా కలెక్టర్ ప్రావిణ్య వివిధ శాఖల అధికా రులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ల్యాండ్ సర్వే విభాగం ఏడి శ్రీనివాసులు, ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం, అటవీ శాఖ అధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల సర్వే, సంబంధిత రైతుల గుర్తింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పలు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఉండి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని వారి భూములను కూడా అటవీ శాఖ తమ ఆధీ నంలోకి తీసుకోగా వాటిని తిరిగి గుర్తించి ఆ పట్టా భూములను రైతులకు స్వాధీన పరచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు చెందిన 45 ఎకరాల వ్యవసాయ భూమిని వారి ఆధీనంలోనే ఉండే విధంగా అధికారులు చర్యలు చేప ట్టాలన్నారు. సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, వేలేరు తహసీల్దార్ కోమి, అటవీ, సర్వే, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ అర్బన్, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాల, కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్ష నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు, ఎంత మంది గైర్హాజరయ్యారు.. అనే వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చిన్న తిరుపతి పై చిన్న చూపు తగునా

- స్వామి వారి కళ్యాణం నాటికి కూడా ఏర్పాటు చెయ్యని ధర్మకర్తల మండలి
- అలసత్వంతో వెనుకబడుతున్న వెంకన్న ఆలయ అభివృద్ధి
- మారిన ప్రభుత్వంతో మార్పు కనపడేనా అని విమర్శలు
- నేటి నుండి ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు







నర్సింహులపేట,మార్చి12 సూర్యా మేజర్ న్యూస్. చిన్న తిరుపతి పై చిన్నచూపు తగునా, స్వామి వారి కళ్యాణం నాటికి కూడా ఏర్పాటు చేయని ధర్మకర్తల్లి మండలి, అలస త్వంతో వెనుకబడుతున్న వెంకన్న ఆలయం, ప్రభుత్వాలు మారిన మార్పు కనబడేనా అని మండల ప్రజల విమర్శలు, నేటి నుండి ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు.మండల మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన శ్రీ పద్మావతి,అలివేలు మంగ సమేత చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై నియోజకవర్గ ప్రజా ప్రతినిధి మరియు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్వామి వారి కల్యాణం నాటికి కూడా ధర్మకర్తల మండలిని నియమించక పోవడం శోచనీయమని ,దీని ఆలస్యంగా వెంకన్న ఆలయ అభివృద్ధి వెనుకబడు తుందని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు.ఆదాయం ఘనంగా ఉన్నా గానీ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు.భక్తుల కొం గు బంగారమై విరాజిల్లుతూ పేరుగాంచిన ఆలయంగా నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల కంటే వైబోపేతంగా పేరుగాంచిన ఇంద్రకీలాద్రిపై నేడు చిన్న చూపు చూస్తున్నారని శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు, ప్రజలు ఆరోపిస్తూ పలువురు విమర్శిస్తున్నారు.నేటి నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను సమకూర్చామని ఆలయ కార్యనిర్వాహణాధికారి కే వేణుగోపాల్ తెలిపారు.

### 1,ఆలయ చరిత్ర.

ఇంద్రకీలాద్రి పర్వతంపై శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నెలవై ఉన్నారని స్థానికులు 1968లోనే గుర్తించారు.నాడే ముందు నిలిచి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. విగ్రహా లను ప్రతిష్టించారు.అప్పటి నుంచి ప్రతి శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు వారాంతపు జాతర జరుగుతుండడంతో బ్రహ్మోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.హోలీ పౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు.భక్తుల విశ్వాసంతో రాష్ట్రం నలు మూలల నుండి వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు.బ్రహ్మోత్సవాలకు వీరి సంఖ్య వేళల్లో ఉంటుంది.

### 2,బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఇలా.

నేటి నుండి తొలక్కం,సేవా కాలం కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.13 గురువారం రోజున బిందెతీర్థం,తీర్థప్రసాద గోష్టి,14 శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం సాయంత్రం నాలుగు గంటల నుండి బేరి పూజ,దేవత ఆహ్వానం,హోమం బలిహరణం,రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతుంది.15 శనివారం ఉదయం బలిహరణం,పురవీధి సేవ,తీర్థ ప్రసాద గోష్టి ఉంటుంది.16 ఆదివారం పూర్ణాహుతి,చక్రతీర్థం పుష్పయాగం,ఏకాంత సేవ ఉత్సవ పరిసమాప్తి నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఆలయ కార్య నిర్వహణ అధికారి కే వేణుగోపాల్ తెలిపారు.

# కళ్యాణం...కమణీయం

- ఘనంగా బుగులు వేంకటేశుని కళ్యాణ ఉత్సవం
- చిల్పూర్ గుట్ట ఆలయాభివృద్ధికి కృషి చేస్తా
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి







స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) మార్చి12,మేజర్ న్యూస్(సూర్య): చిల్పూర్ గుట్ట ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా చిల్పూర్ మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణం అర్చకుల వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,ఈవో బి. లక్ష్మీప్రసన్నలు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను వీక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు.ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణం కన్నులారా తిలకించారు.అనంతరం మహన్నా ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీపీవో నాగపూరి స్వరూప,తహసిల్దార్ సరస్వతి,ఆర్ ఐ వినీత్, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గడ్డమీది సురేష్ కుమార్,జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, ధర్మ కర్తలమండలి సభ్యులు,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్,అర్చకులు బి. రవీందర్ శర్మ,సౌమిత్రి రంగా చార్యులు,కృష్ణమాచార్యులు,ఆలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ ను పరామర్శించిన ధనసరి సూర్య



మంగపేట, మార్చి 12, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని రమనక్క పేట గ్రామ సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణకి మంగళ వారం రాత్రి వాహన ప్రమాదంలో గాయాలయి వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మిక మిత్రునికి ఆర్థిక సహాయం



మల్హర్. మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఏఎమ్మార్ ఓసిపి లో వాల్వో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఇందారపు కుమార్ కు చెందిన ఇళ్లు మంగళవారం షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. కాగా ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన తోటి కార్మిక మిత్రునికి ఏఎమ్మార్ లో విధులు నిర్వహిస్తున్న సహచర వాల్వో ఆపరేటర్లు బుధవారం కుమార్ ఇంటిని సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం కుమార్ కు సహచర మిత్రబృందం రూ 8500 రూపాయల నగదును అందజేసి అండగా నిలిచారు.

# అధికారులపై పెద్ది ఆగ్రహం..!

## సెటిల్మెంట్ లకు సహకరిస్తున్నారని పెద్ది ఫైర్



నర్సంపేట,మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘట నలకు, కాంగ్రెస్ ప్రభుత్వ నేతల భూ కబ్జాలకు పోలీసులు సహకారం అందిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. నర్సంపేటలో సామాన్యుడికి న్యాయం అందడం లేదన్నారు. తప్పుడు కేసులు పెడుతూ పోలీసులు భయపెడుతున్నట్లు గుర్తు చేశారు. సీపీ, డీసీపీ, మరియు కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరగుతున్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చెయ్యాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాలకు రెవె న్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడంతోనే నర్సంపేటలో మంగళవారం రెండు ఘటనలు జరిగినట్లు తెలిపారు. సహకారం అందిస్తున్న అధికారులారా కబార్ధర్ అంటూ మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆ కబ్జాల భూమిలో రెవిన్యూ, మున్సిపల్ మరియు పోలీస్ అధికారులు వాటాదారులే అని తీవ్ర ఆరోపణలు చేశారు. కోర్టు తీర్పును కూడా పరిగణన లో తీసుకోకపోవడం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు. 13 మార్చి వరకు స్టేటస్ కో ఉన్నా కూడా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. రోడ్డు క్లోజ్ చేస్తే పోలీస్ బారికేడ్ ఎలా పెడతారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మె ల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమిలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని అసెంబ్లీలో మాట్లాడినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం లోపాలను ఎత్తి చూపి భూ కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజల పక్షాన నిలబడాలి. వాటా దారులైన ప్రభుత్వ అధికారులపై చర్యలకు ప్రయత్నాలు చెయ్యండని సూచించారు. అభివృద్ధి పైన దృష్టి పెట్టండన్నారు. నర్సంపేటలోని అన్ని అక్రమ దందాలలో 4 వాటాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, రెవెన్యూ, మున్సిపాలిటీ మరియు పోలీస్ అధికారులుగా దందా సాగుతుందన్నారు. తప్పుడు కేసులు పెడుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి, అభివృద్ధిపై దృష్టి పెట్టండి అని సూచనలు చేస్తున్నామన్నారు. నర్సంపేట ప్రజలు కూడా జరుగుతున్న ఘటనలపై ఆలోచన చెయ్యాలని అన్నారు.

# విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



## బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

## భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 12 మేజర్ న్యూస్:విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, బడ్జెట్ లో నిధులు కేటాయించాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యసంఘం జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి, గౌరవ అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాస్ చారి,జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్నా కోర్పొరేషన్ ప్రకటించలేదన్నారు.వృత్తులు నిర్వహించే వాళ్లకు నిధులు కేటాయించలేని,స్వర్ణకారులకు, వడ్రంగులకు, పోలీసువారితో, ఫారెస్ట్ అధికారులతో ఇబ్బందులున్నాయని గుర్తు చేశారు.వృత్తులు రోజు రోజుకు నిరాధరణకు గురవుతున్నాయని యాభై సంవత్సరాలు నిండినవారికి రూ5 వేలు పెన్షన్ ఇవ్వాలని,ఉప్పల్ బగాయత్ స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వం ప్రకటించిన రూ 5కోట్లు కేటాయించి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలో 20ఎకరాల స్థలం కేటాయించి. వృత్తి శిక్షణ, వృత్తి చేసుకోవడానికి చిన్నతరహా పరిశ్రమల రూపంలో పంచవృత్తులు ఒకే చోటనిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు.

# గ్రామాలలో ని సమస్యలను వెంటనే పరిష్కరించాలి



## కలెక్టర్ టీఎస్ దివాకర

## మండల స్థాయి అధికారులు కలిసి పని చేయాలి

వాజేడు మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ములుగు జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చొరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని సూచించారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి



సమస్యను పరిష్కరించాలని సూచించారు. మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తాం. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు నాణ్యమైన పనులు చేపట్టాలి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మూడవరోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

### ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్



పరకాల, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. రిలే దీక్షను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ ఆధ్వర్యంలో మంగళపల్లి రాజు మాదిగ, బొచ్చు శ్రీనివాస్ మాదిగ, చెరుకు వేణు మాదిగ, తిక్క రాజు మాదిగ, కొయ్యడజశ్వంత్ మాదిగ, బొచ్చు బాబు మాదిగ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణను ఏ బి సి డి లుగా వర్గీకరించిన తర్వాతనే నూతన ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలిపారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన ఐదు నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేసి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉద్యోగాలు వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉద్యమ ద్రోహులకు సద్దులు కట్టిన రేవంత్ ,నాయినిలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని ఉద్యమ సమయంలో ఉద్యమ ద్రోహులకు రేవంతరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిలు సద్దుల కట్టారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎ మ్మెల్యే నన్నపునేని నరేందర్ తో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి , నాయిని రాజేందర్ రెడ్డి ఉద్యమానికి ద్రోహం చేశారని ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేశారని మర్చిపోవద్దన్నారు. ఉద్య మ నాయకుడు హరీష్ రావు గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మానుకోట ఘటన జరిగినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని 25 ఏండ్ల పండుగ జరుపుకోనుందని చెప్పారు. ప్రపంచమే అబ్బురపోయేలా సభలు, సమావేశాలు నిర్వహించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నాయిని ప్రతి సారీ అభివృద్ధి, అభివృద్ది అని మాట్లాడుతున్నారని నాయిని ఈ నగరాన్ని నిర్మించినట్లు మరో చంద్రబాబులా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి లో ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేకపో తున్నారని చెప్పారు. కేవలం 15 నెలల్లో నే కాంగ్రెస్ పై తీవ్రమైన వ్యతిరేకత వస్తోందని తెలిపారు. నిర్మించిన ప్రాజెక్టులకు 5 కోట్ల నిర్వహణ నిధులు విడుదల చేయలేని అసమర్థులు మీ మంత్రులు అన్నారు. జనగామ ఎండి పోతుంది, డోర్నకల్, భూపాలపల్లి లో పచ్చని పైరులు ఎండి పోతూ పశుగ్రాసంగా మారుతున్నాయని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి లో దేశ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల గురించి మా ట్లాడుతున్నారని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నాటి ఎమ్మెల్యే మాందాడి సత్యనారాయణ రెడ్డి హయాంలో పెద్ద కుంభకోణమే జరిగిందన్నారు. మొత్తం బోగస్ పేర్లు నాటి రికార్డులు కూడా ఇంకా ఉన్నా యని చెప్పారు. నాటి అవినీతికి కారుకులు ఎవరో , కీలక సూత్రధారులు ఎవరో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకో ఆధారాలు అన్ని భద్రంగా ఉన్నాయని తెలిపారు.

మేము మానవతా దృక్పథంతో , కక్షపూ రితంగా వ్యవహరించలేదని, మేము ఆ రికార్డులు బయటకు తీస్తే మీ పరిస్థితి ఎట్లా ఉంటుందో మీరే ఆలోచించుకోవాలన్నారు. నగర ప్రజలకు కనీసం నీరు అందించే పరిస్థితి లేదన్నారు. రాసి పెట్టుకో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం మా ప్రభుత్వమేనన్నారు. సమావేశంలో నాగుర్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# సింహవాహనంపై నృసింహుడిగా స్వామి వారు

### వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు

### రాత్రి ఘనంగా గరుడోత్సవం,సదోస్యం కార్యక్రమాలు

రేగొండ,మార్చి 12,మేజర్ న్యూస్(సూర్య) : కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధ వారం లక్ష్మీ నరసింహా స్వామి సింహవాహనంపై పురవీధుల్లో విహరించారు. నృసింహుడిగా సింహవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. దుష్ట జన శిక్షణకు, శిష్ట రక్షణకు సంకేతం ఈ సింహవాహనం. సింహవాహనంపై పురవీధుల్లో విహరిస్తుండగా స్వామి వారి వైభవాన్ని చూసి భక్తులు పులకించి పోయారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి స్వామి వారికి గరుడోత్సవం,సదోస్యం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈరోజు స్వామి వారికి హనుమంత వాహన సేవ, రాత్రి చిన్న రథ సేవ,దోపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ భిక్షపతి,ఈఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు,ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి,ఈఓ మహేష్, ప్రజాప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి**

**మండల అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 12 (మేజర్ న్యూస్) : ప్రస్తుత వేసేవి కాలంలో ప్రజలతోపాటు కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పనికి ఆహార పథకం వెళుతున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా వారు పనిచేస్తున్న చోట్ల త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని,





అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డ్వాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్, డిఈఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి




భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 12 మేజర్ న్యూస్: విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలనిఏబీవీపీ టౌన్ జాయింట్ సెక్రెటరీ గౌనేల సాయి తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కొలికపొంగు విఘ్నేష్ బాణోత్ సంతోష్ బంటీ ఈశ్వర్ వంశిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.






## గాలికి వదిలేసిన నర్సరీలు...

# వృక్షాలుగా మారిన మొక్కలు

ఇనుగుర్తి, మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృక్ష సంపదను పెంచాలని కోట్ల ప్రభుత్వ ధనాన్ని ఖర్చుపెట్టి వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చేపడుతుంటే ఇనుగుర్తి మండలంలోని లాలు తండా,కోమటిపల్లి సెంట్రల్ నర్సరీలను మాత్రం అటవీ అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలేశారు.సరైన సమయంలో మొక్కలను నాటకపోవడంతో తగినన్ని వృక్షాలు లేక వర్షాలు కురవకపోవడం, వాతావరణంలో ఆక్సిజన్ శాతం తగ్గిపోతున్నా కూడా అధికారులు మాత్రం తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు.చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడతాయని మన పెద్దలవాక్కు. అందుకే 'వృక్షో రక్షతి రక్షితః' అని అన్నారు.అయితే లాలు తండా,కోమటిపల్లి సెంట్రల్ నర్సరీలో ప్లాస్టిక్ సంచులలో పెంచుతున్న మొక్కలను నిర్ణీత సమయంలో ఒక చోటు నుండి మరొకచోటుకు మార్చకపోవడంతో వాటి పేర్లు కాస్త భూమిలోకి పాతుకుపోయి అక్కడే వృక్షం లాగా మారిపోయాయి.నర్సరీల నిర్వహణ కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులను ఇస్తున్నప్పటికీ అటవీ అధికారులు మాత్రం వాటిని దుర్వినియోగ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇనుగుర్తి ఉత్తరం ఫారెస్ట్ బీట్ లో ప్లాంటేషన్ వైఫల్యం కావడంతో సంబంధిత బీట్ ఆఫీసర్ ని విధుల నుండి సస్పెండ్ చేశారు. తిరిగి కొన్ని రోజుల తర్వాత మళ్లీ అదే బీట్ లో విధుల్లోకి చేరిన బీట్ ఆఫీసర్ నర్సరీల నిర్వహణలో వైఫల్యం చెందుతే విధుల నుండి సస్పెండ్ అయితామనే ఏమాత్రం భయం లేకుండా వ్యవహరించడం గమనార్హం. అంతేగాక సస్పెండ్ అయిన ఒక అధికారి తిరిగి అదే స్థానంలో విధుల్లోకి చేరడం దానిపట్ల



గ్రామస్తులకు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.నర్సరీ నిర్వహణ వైఫల్యం పై ఫారెస్ట్ రేంజ్ అధికారి విజయలక్ష్మిని వివరణ కోరగా బడ్జెట్ లేకపోవడంతో మొక్కలను ఒకచోటు నుండి మరొక చోటుకు మార్చలేదని త్వరలోనే మారుస్తామని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ధనం వృధా కాకుండా వృక్ష సంపద పెరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మాంసం కూర వండలేదని

### భార్యను కడతేర్చిన భర్త

### ఘర్షణకు దారితీసిన ఇరువురి మధ్య వాగ్వాదం

### సీరోల్ మండలం లో వెలుగుచూసిన ఘటన

### మరిపెడ సీఐ రాజ్ కుమార్



కురవి,మార్చ్ 12మేజర్ న్యూస్ (సూర్య):రాత్రిపూట ఇంటికి వచ్చిన భర్త తన భార్యతో మాంసం కూర వండలేదని వాగ్వాదానికి దిగాడు. చివరకు ఆమెను చంపేస్థాయికి వెళ్లిపోయాడు.కూర వండలేదని ఆగ్రహించిన భర్త విచక్షణ కోల్పోయి భార్యను కొట్టి చంపాడు.ఇంటి వద్ద మాంసం కూర ఉండలేదని



క్షనణికావేశంలో భార్యను భర్త చంపిన సంఘటన సిరోల్ మండలంలోని ఉప్పరగూడెం శివారు బూరుగు చెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని మాంజా తండాలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాంజ తండాకు చెందిన మాలోత్ బాలు మాలోత్ కళావతి (38) ని మంగళవారం రాత్రి 11 గంటల సమయం లో గొడవపడి కొట్టి చంపాడు. బుధవారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలుకి కూతురు, కుమారుడువున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న మరిపెడ సి ఐ రాజుకుమార్,సీరోల్ ఎస్సు నగేష్ మహిళ మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఇస్లావత్ లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మార్కెట్ లో చార్జీల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### దాడువాయి చార్జీలు మార్కెట్ కమిటీ చెల్లించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

గీసుగొండ మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు కష్టపడి పంట పండించి పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నారని,రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే బస్తాలు తూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీలు చెల్లించి రైతులపై భారం తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడిఎం శ్రీనివాస్ ను వరంగల్ జిల్లా కార్యాలయంలో కలిసి మెమోరాండం అందచేశారు.అనంతరం సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండించి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా రైతుల పంటలపై చార్జీలు వేస్తున్నారని,తూకం ఒక రైతుకే అవసరం కాదని,పంటను కొనుగోలు చేసే వారికి కూడా అవసరమేనని ,కేవలం రైతునుండే చార్జీలు వసూలు చేయడం సరైందికాదన్నారు.రైతులపై భారం తగ్గించాలంటే పంటను కొనుగోలు చేసేవారు చార్జీలో సగం రూపాయలను మార్కెట్ అధికారులు ఇప్పించాలని, లేదంటే మార్కెట్ కమిటీలే దాడువాయిలకు చార్జీలను చెల్లించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ కు రైతులు అమ్మిన పంటపై సంవత్సరానికి కోట్ల రూపాయలలో ఆదాయం వస్తుందని,ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్లకు ఆదాయం వచ్చిన రైతుల



అమ్మిన పంటపై దాడువాయులకు రైతుల వద్ద నుండి మినహాయించి ,రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరారు.ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా రైతుల పంటను మార్కెట్లో అమ్ముకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని,ఇట్టి సమస్యను గుర్తించి మార్కెట్లను కాపాడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య,కోశాధికారి సిరుల రవీందర్,కమిటీ సభ్యులు మొకిడే పీరయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోసాగునీటి సమస్యకు ఎర్రబెల్లి అవినీతే కారణం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కమిషన్ల కోసం

### కక్కుర్తి పడడంతో చెక్ డ్యాములు ధ్వంసం

### పాలకుర్తి ఎమ్మెల్యే పై పనిగట్టుకొని బిఆర్ఎస్

### నాయకులే దుష్ప్రచారాలు చేయించారు



తొర్రూరుమార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గంలోసాగునీటి సమస్య తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి ఎర్రబెల్లి దయాకర్ రావు అవినీతే కారణమని తొర్రూరు మండలం సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు అన్నారు. బుధవారం తండా రైతులు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు కక్కుర్తి పడి చెక్ డాములు నిర్మాణ పనులలో నాణ్యత లేకుండా నిర్మించారని, దాని మూలంగా ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని వాపోయారు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిలు సాగునీటి విషయంలో ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి పనిచేస్తున్న, ఎమ్మెల్యే పై ఝాన్సీ రెడ్డి పై, మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడమే పనిగా ఎర్రబెల్లి దయాకర్ రావు పెట్టుకున్నాడని, వారు ఆరోపించారు. ఏది ఏమైనా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలతోనే సాధ్యమని వారు తెలిపారు.



## సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 12 (మేజర్ న్యూస్) : జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం (ఐడిఓసి) పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించి మాట్లాడుతూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణం జరగాలన్నారు. త్వరితగతిన కాంపౌండ్ వాల్, వెల్వేషన్, పెయింటింగ్, గ్రీనరి భవన సుందరీ కరణ పనులు పూర్తి చేయాలనీ, పనులు నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ ఉషారెడ్డి, సంబంధిత అధికారులు,గుత్తేదారులు, తదితరులు ఉన్నారు.

## బెటాలియన్ ఎస్ఐకి గ్రూప్ 2లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



చెన్నారావుపేట మర్చి 12,మేజర్ న్యూస్ (సూర్య ):వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామనికి చెందిన ఓరుగంటి అశోక్ నాలుగు ఏళ్లుగా నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లీ లో ఏడో బెటాలియన్ లో రిజర్వ్డ్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్నారు. నిన్న విడుదలైన గ్రూప్ 2 లో బి సి (ఏ ) కేటగిరిలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు.

### బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి

# రైతులు మోసపోవద్దు



### రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా

### రైతుల పంటలకు రక్షణగా ఉంటాం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, మార్చి 12, మేజర్ న్యూస్ సూర్య : రాజకీయ లబ్ధి కోసమే రైతులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ధర్నా పేరుతో దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చలివాగులో పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే ధర్నా నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు.రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి పంటలకు కాంగ్రెస్ మండల నాయకులు రక్షణగా ఉంటారని భరోసా ఇచ్చారు. భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో వీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు. చలివాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల విజ్ఞప్తి మేరకు జాలు కలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా చలివాగు ను అడ్డుపెట్టుకొని చాపల వ్యాపారం చేశారని, కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శిం చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయి నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన హీన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఉనికి కోసం రైతులను ఆందోళ నకు గురి చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసవి రవి, సదయ్య, జక్కుల నరేష్, రాజు, జగన్, రాజయ్య, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాలలో కొండా ప్రభబండి షురూ...

గీసుగొండ మార్చి12 మేజర్ న్యూస్ (సూర్య)కొమ్మాల జాతరలో కొండా ప్రభ బండి వంద డప్పులతో అంగరంగ వైభవంగా కార్యకర్తల సమక్షంలో తరలిస్తామని,తానే ప్రభ బండిని ప్రారంభిస్తానని,మంత్రి కొండా సురేఖ హాజరవుతారని కొండా మురళి తెలిపారు.తాను రాను అని ప్రచారం చేస్తున్నవారికి వచ్చి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు.బుధవారం ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆహ్వానం మేరకు మనుగొండ గ్రామంలో ఆయన ఇంటికి వచ్చారు.ఆయనతో పాట కొండా వర్గీయులు వీరగొని రాజ్ కుమార్,గోపాల నవీన్ రాజ్,రడం భరత్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భం గా అల్లం బాలకిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కొండా మురళీ మాట్లాడారు .అనంతరం కొమ్మాల స్టేజి వరకు కార్యకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ప్రభబండి వద్ద కొబ్బరికాయ కొట్టారు.అనంతరం కొండా మురళీ మాట్లాడుతూ గీసుకొండ ప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన తనను కలవాలని ఆయన సూచించారు. కార్యకర్తలను కంటికి రెప్పలుగా కాపాడుకుంటానని అన్నారు. అబ్బర పులి కొండామురళి నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.



పదవులకోసం వచ్చిపోయేవాళ్ళతో ఏం కాదు

వంద డప్పులతో ప్రభబండిని తరలిస్తాం

ఎవరికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటా

మీకు నేనున్నానంటూ మీసం మెలేసిన కొండా

కొండాకు అభిమానులు,కార్యకర్తలు ఘనస్వాగతం

అబ్బర పులి..కొండా మురళి నినాదాలతో హోరెత్తించిన కార్యకర్తలు

### ఈనెల14న సాయంత్రం

### ఉత్కంఠ...ఉద్రిక్తత... ఉత్సాహం?

మండలంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి వీరగోని రాజకుమార్,అల్లం మల్రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్టు మండల పార్టీ అధ్యక్షులు ప్రకటించిన విషయం తెలిసిందే.అప్పటి నుండి రాజకీయ సమీకరణాలు వేడెక్కాయి.హోలీ పండుగ సందర్భంగా ప్రారంభమయ్యే కొమ్మాల జాతరలో కొండా వర్సెస్ రేవూరి వర్గం తరలించే ప్రభబండ్లపై ఉత్కంఠ నెలకొంది. ప్రభ బండ్లను తరలించే క్రమంలోఆధిపత్యం కోసం ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అందరిలో ఆసక్తి నెలకొంది.పోలీసులు సైతం ప్రభబండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది.డీజే బండ్లను తీసుకురావద్దని ఇప్పటికే పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఇదే విషయంలో ఘర్షణలు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తుగా డీజే లను



నిషేధించారు.



## గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, వసతులపై

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హనుమకొండ, మార్చి 12 ,మేజర్ న్యూస్ సూర్య : గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, కస్తూరిబా విద్యాలాయాల్లో ఫుడ్ సేఫ్టీ, వసతుల కల్పన, ఇతర అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని, భోజనం, ఇతర వసతులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ కలెక్టర్ కు వివరించారు. గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, మెష్ డోర్స్, కాంపౌండ్ వాల్స్, ఇతర మౌలిక వసతుల గురించి





కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ గురుకులాల్లో సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికీ తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గురుకులాల్లో కల్పిస్తున్న వసతుల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గురుకులాల్లోని అన్ని వసతులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని, బియ్యం, పాలు, కూరగాయలు, ఇతర సరకులు నాణ్యతగా ఉండాలన్నారు. మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా జరగాలని తెలిపారు. సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఈవో వాసంతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ

### 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 12 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి రాయితీని పొందుతూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేం





దుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని మునిసిపల్ కార్యాలయం, అలాగే రఘునాథపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు.స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎల్ఆర్ఎస్ రుసుములు చెల్లించిన వారికి స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నామన్నారు.ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం ఆస్తి పన్ను గురించి మాట్లాడుతూ ప్రతి రోజు రూ. 8 లక్షల నుంచి రూ. పది లక్షల వరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ – 1864 ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇప్పటివరకు మున్సిపల్ పరిధిలో 113 మందికి నోటీసులు జారీ చేశారని వెల్లడించారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ

## మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



గోవిందరావుపేట, మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య): నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో గత కొద్ది రోజులుగా పేద, అమాయకపు ఆదివాసి, గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకుని దళారులు నకిలీ, పూర్తిస్థాయిలో సేద్యం కానీ దిగుబడి రాని విత్తనాలు రైతులకు ఇచ్చి అనేక రూపాయల పెట్టుబడులు పెట్టించి రైతులను మోసం చేసి ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్న దళారువస్థలను వారికి వత్తాసు పలుకుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం గోవిందరావుపేట మండల అధ్యక్షులు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలలో వరి పంట తరువాత ఆ స్థాయిలో ఎన్నో వందల ఎకరాలను మొక్కజొన్న పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు. సాగునీరు, పెట్టుబడి తక్కువగా ఉంటుందని రైతులు మొక్కజొన్న పంటను మారుమూల ప్రాంతాలలో ఎక్కువగా పండిస్తుంటారు. దీనిని అదునుగా చేసుకొని దళారులు చీకటి ఒప్పందం కుదుర్చుకున్ని కొన్ని మల్టీ నేషనల్ కంపెనీల యొక్క విత్తనాలను దిగుబడి రాగానే ఎక్కువ ధర పలుకుతాయని అంతర్జాతీయ మార్కెట్లో రేటు ఎక్కువగా ఉంటుందని స్వయంగా కంపెనీలే వచ్చి రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తుందని, అమాయక ఆదివాసి, గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకొని దళారులు నకిలీ, విత్తన ఉత్పత్తి లేని దిగుబడి సరిగా లేని విత్తనాలు రైతులకు మాయమాటలు చెప్పి ఇచ్చి పంట సాగు చేసి రైతులను ఆర్థికంగా పెట్టుబడి పెట్టించి రైతులకు నట్టేట ముంచే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఆర్గనైజర్లు ఏజెన్సీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా దళారులు రైతులకు పలు రకాల కంపెనీల విత్తనాలు అందజేస్తున్నారో వారి కంపెనీ యొక్క వివరాలు రైతులకు చెప్పకుండా ఏజెంట్లు దళారులు రైతులకు విత్తనాలు ఇచ్చి పంట చేతికి వచ్చినంక రైతులకు తెలియకుండా సంబంధించిన కంపెనీ లకు అధిక ధరలకు అమ్ముకొని రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుని లాభాలు అర్జించుకుంటున్నాయి. మరి కొంతమంది రైతులు దళారులు ఇచ్చిన నకిలీ, ప్రాచుర్యంలో లేని విత్తనాలు సేద్యం చేసి పంట దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయి దళారి వ్యవస్థ మోసంలో వారి యొక్క పరిస్థితి నానాటికి దిగజారిపోయి రైతు కూలీలుగా వారి పొలంలోనే మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేక దళారుల ఉచ్చులో పడి రైతులు మోసపోయి అంతేకాకుండా రైతులు ఇదేంటి పరిస్థితి అని అడిగితే రైతుల పైన దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడే అటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను పంపించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి మొక్కజొన్న వేసిన రైతుల దగ్గరికి వెళ్లి వివరాలు తీసుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు ఆర్గనైజర్ల వివరాలు పూర్తిగా స్వీకరించి ప్రభుత్వానికి వెంటనే నివేదిక సమర్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు వల్ల రైతులు నష్టపోయారు, ఆ కంపెనీల పైన కఠిన చర్యలు తీసుకొని రాబోయే రోజులలో మరే రైతు కూడా నష్టపోకుండా ఆ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టి సంబంధించిన ఆర్గనైజర్లు వ్యక్తులపైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతాలలో రైతులు పండించే అన్ని పంటల మీద వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అన్ని విషయాలు తెలుసుకుంటూ రైతులు పండించే పంటల విషయాలలో రైతులకు పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు తెలియజేస్తూ రైతులు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోకుండా చేయాలని ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతుల తరపున ప్రభుత్వాన్ని ఇటువైపు వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు లాకవత్ నరసింహ నాయక్, చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, రేండ్ల శ్రీనివాస్, కనుకుంట్ల జ్యోతి, రఘు, బొల్లం ప్రసాద్, భూరెడ్డి మధు, ఓదెలు, దర్శనాల సంజీవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

### ఫీ రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 12 మేజర్ న్యూస్:వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 'విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90 శాతం మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ పైనే ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఈ బడ్జెట్ లో పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ

### చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన





గణపురం రూరల్ మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: డిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ అన్నారు.చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్ అవగాహన పెంపొందించుకోవాలని ఫోన్ ఫే, గూగుల్ ఫే, భీమ్ అఫ్, ఫేటీమ్, మొదలైన సేవలను వివరించారు. తెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు సమాచారం చెపోద్దని. అకౌంట్, ఎటిఎం ఓటీపీ సి వి వి నంబర్స్ ఎవరికీ చెప్పద్దని. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ '1930' సమాచారం అందించాలని సూచించారు.ఆన్ లైన్ గేమ్స్, లోన్స్ పట్ల జాగ్రత్త వహించాలని బ్యాంకులు పరిష్కారం చూపని సమస్యలుంటే ఆర్.బి.ఐ పరిష్కారం చూపిస్తుందన్నారు ఈ సదస్సులో ఆర్బిఐ అధికారులు భరత్ కుమార్, టీజీబీ-వరంగల్ రీజినల్ ఆఫీస్ నుండి నోడల్ అధికారి శ్రీనివాస్ ఎస్ ఎల్ సి కౌన్సిలర్. ప్రేమ్ కుమార్, ఫీల్ ఆఫీసర్ మల్లేష్, బ్యాంకు మిత్ర పూర్ణచందర్, పాఠశాల ఇంచార్జి జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత




గోవిందరావుపేట, మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య) : గుండెపోటుతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్థిక చేయూత అందించారు. గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన బండి ఆనంద్ గత కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, సూరపనేని సాయిబాబు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల అధ్యక్షురాలు మద్దాల నాగమణి, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, రేగుల లక్ష్మణ్, జెట్టి రాజు, ఎండి. మాజిత, మిరియాల లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి




### ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ

టేకుమట్ల మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఏం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయని, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ చందర్ మాదిగ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ మాదిగ మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ తప్పనిసరి అని నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట మారుస్తున్నారని, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అయ్యేంతవరకు అనేక ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని, జనాభా ప్రాతిపదికన ఎస్సీ మాదిగ, మాదిగ ఉప కులాలకు 11 శాతం రిజర్వేషన్ వర్తించే విధంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, లేనిపక్షంలో ఎస్సీ మాదిగ మాదిగ ఉప కులాల, విద్యార్థి,మహిళా విభాగాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, బేడ బుడగ జంగం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, ఎం ఎస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడి మాదిగ, మండల నాయకులు మచ్చ సర్వోత్తమ్ , ఎలుకటి సదయ్య, జీడి రాజు, జీడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సీఐ పులి రమేష్

భీమదేవరపల్లి, మార్చి 12(మేజర్ న్యూస్ సూర్య): సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో బుధవారం సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్కు డయల్ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కారడ్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, లోన్యాప్లు, ఓటీపీ, సైబర్ క్రైమ్ పోర్టల్, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్చి వివరించారు. ఆయన వెంట ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదకర తుమ్మ చెట్లు తొలిగించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు





మల్హార్, మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఎస్సీ కాలనీకి సమీపంలో గల విద్యుత్ వైర్లకు తగులుతు ప్రమాద కరంగా ఉన్న తుమ్మ చెట్లను కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గుగ్గిల్ల రాజ్ కుమార్ బుధవారం జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ సెంటర్ నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి లో స్ట్రీట్ లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని రాత్రి వేళల్లో నిర్మానుష్యంగా ఉన్న పెంజెరు కట్ట వెంట క్రిమి క్రిటాకాలు సంచరిస్తుండడంతో భయానక వాతావరణం నెలకొందని సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ముప్పు

### కొయ్యూరు అటవీ శాఖ అధికారి రాజేశ్వర్ రావు

### ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, ఉపాది సిబ్బందితో సమీక్షా

మల్హార్, మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య : అడవుల్లో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ముప్పని కొయ్యూరు అటవీ శాఖ అధికారి రాజేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్యాం సుందర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం





ఏర్పాటు చేసి మాట్లాడారు. వేసవి దృష్ట్యా అడవులను అగ్ని బారి నుండి రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అడవి సంపదతో పాటు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మండలంలో పులి సంచరిస్తుందనే భయంతో అడవులకు నిప్పు పెట్టి వన్యప్రాణులకు హాని కలిగించవద్దని తెలిపారు. అటవీ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు, తాడిచెర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్, బీట్ అధికారులు వెంకటేష్, శ్రీకాంత్, మహేందర్, నరేష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న

# ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలకాలి

**భారీ జన సమీకరణతో సీఎం కు కృతజ్ఞతలు తెలపాలి**

**16వ తేదీన 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొంటారు**

**సీఎం తో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేపించుకోవాలి**

**ఈ సభ ద్వారా నియోజకవర్గంలో మన బలం ఏంటో చూపించాలి**

**నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికే తాపత్రయ పడుతున్న**

**మీ అందరి సహకారంతోనే సాధించగలను**



రఘునాథపల్లి మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్లో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చి వాటి శంకుస్థాపనకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి సారిగా వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్ద ఎత్తున జన సమీకరణతో ఘన స్వాగతం పలకాలని తెలిపారు. ఈ సభ లో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం తో మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తెచ్చుకోవాలని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ సభ జయప్రదం కావడానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోయే సరికి కడుపు మండుతోందని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కవితలు ప్రభుత్వంపై అక్కసుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పేరుకే కేంద్ర మంత్రులని వారు ఢిల్లీ లో కంటే హైదరాబాద్ లోనే ఎక్కువగా ఉంటారని, వీరు తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమే వీరి పని అని ఏద్దేవా చేశారు. అందుకే వారిని దద్దమ్మలు అంటున్నానని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ లు సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పెల్లి లింగాజీ, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ జెడ్పీటిసి బొల్లం అజయ్, మాజీ ఎంపీపీ మేకల నరేందర్ వరలక్ష్మి, నామాల బుచ్చయ్య, ఎండి భాష్మియ, లోనే శ్రవణ్ కుమార్, ఎండి షబ్బీర్ మియా, బంధ కుమార్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు

రాయపర్తి మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కొండాపురం ఊకల్ వెంకటేశ్వర పల్లి గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ అధికారులతో మాట్లాడి బుధవారం బస్సు సౌకర్యాన్ని కల్పించారు సరైన బస్సు సౌకర్యం లేక ఇన్ని రోజులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గోడు తెలుసుకున్న ఎమ్మెల్యే మా గ్రామాలకు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు నూతనంగా వచ్చిన బస్సుకు వెంకటేశ్వర పల్లి గ్రామంలోని గ్రామస్తులు వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు మామిడి తోరణాలు కట్టి కొబ్బరికాయలు కొట్టి బస్సును స్వాగతించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేసని వెంకట్ రెడ్డి కుందూరు భీష్మ రెడ్డి సతీష్ రెడ్డి మంద యాకూబ్ రెడ్డి మంద శ్రీనివాస రెడ్డి కొనుకటి రవీందర్ గిరుక సాంబయ్య మంద శ్రీనాథ్ కుమార్ స్వామి ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వాగ్దానం నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



ఐనవోలు సూర్య న్యూస్ (మార్చ్ 12): ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని నాగపురం గ్రామంలో తాత్కాలిక రేషన్ షాపు ఏర్పాటు చేశారు. నాగపురం గ్రామస్థులకు రేషన్ షాపు దూరంగా ఉందని, వారి గ్రామంలోనే రెండు మూడు రోజులు రేషన్ సరుకులు ఇచ్చేలా షాపును ఏర్పాటు చేయాలని ఎలక్షన్స్ ముందు ఎమ్మెల్యేను కోరారు. ఈరోజు ఎమ్మెల్యే ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ నాగపురంలో వారికి సరుకులు అందేలా షాపును ఏర్పాటు చేశారు.

# సీఎం సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే



స్టేషన్ ఘనపూర్, మార్చి12,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామ పాలకుర్తి రోడ్ లోని సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ల్యాండ్ కావాలి, శంకుస్థాపనలకు సంబందించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సిట్టింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలి ప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు



సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్,పింకేశ్ కుమార్,డీసీపీ రాజమహేంద్ర నాయక్,విద్యుత్ శాఖ ఎస్ ఈ వేణుమాధవ్, ఆర్డీవో డిఎస్ వెంకన్న,ఏసీపీ భీమ్ శర్మ,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,డీఈ వై రాంబాబు,సీఐ వేణు,శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



రాయపర్తి, మార్చి 12(మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ,కందికట్ల శ్రీనివాస్ మాదిగ, గాదే సురేష్ మాదిగ,తాటికల మహేష్ మాదిగ,ఐత చరణ్ మాదిగ, గాదె యాకయ్య మాదిగ,ఐత సందీప్ మాదిగ, ఎలుకట్టే అజయ్ మాదిగ, నరసింహమూర్తి,నూనె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం



ఐనవోలు సూర్య న్యూస్ (మార్చ్ 12):ఐనవోలు మండలం కక్కిరాలపల్లి,వడ్డెర గూడెంలోని 22ఏళ్ల రాపోలు శోభన్ బాబు పారాక్యూట్ గడ్డి మందు వీడియో తీసుకుంటూ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంటూ, ఆ వీడియోని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు,విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతన్ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి



గణపురం రూరల్ మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బిజెవై ఎమ్ కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ చరిమల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య:మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొసం ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు, 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్స్ కు అవకాశం కల్పించ బడుతుందని ఆయన తెలిపారు. యువత సొంత రాష్ట్రంలో కానీ లేదా ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, నమోదుకు pminternship .mca.gov.in ఆన్ లైన్ లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 21-24 మధ్య వయస్సు కలిగి ఉండాలని, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందచేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను కుటుంబీకులకు అప్పగింత



భీమదేవరపల్లి, మార్చి 12(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో మతిస్థిమితం లేక సంచరిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర తండాకు చెందిన సభావత్ జిజాలి ని ముల్కనూర్ పోలీసులు మంగళవారం గుర్తించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆమె కుటుంబీకులకు సమాచారం అందించి బుధవారం తెల్లవారుజామున అప్పగించారు. ఈ సందర్భంగా జిజాలి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపి, ఆమెను స్వగ్రామానికి తీసుకెళ్లారు. బ్లూ కార్ట్ సిబ్బంది యాకూబ్ సమయస్ఫూర్తిని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ సాయిబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ

మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి,మార్చి12, మేజర్ న్యూస్ (సూర్య ): హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ శిక్షణా సంస్థ ద్వారా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో బి.సి. విద్యార్థులకు ఒక నెల పాటు నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి. స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.ఎంపీవీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ కల్పిస్తారని ఆయన తెలిపారు. డిగ్రీ పూర్తయిన 26 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. ఈనెల 15వతేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు దరఖాస్తులను www.tgbcstudycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని ఆయన తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలలోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్ష ఉంటుందని, పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మందిని ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. మరింత సమాచారం కోసం 040-29303130 ని సంప్రదించాలని ఆయన కోరారు.

## శ్రీ వివేకవర్ధిని విద్యార్థుల క్షేత్ర పర్యటన...



కేసముద్రం,మార్చి 12, మేజర్స్ న్యూస్ (సూర్య): క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు బుధవారం మల్యాల లోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన 8 , 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులను క్షేత్ర ప్రదర్శనకు తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని మాత్రమే ఇవ్వకుండా క్షేత్ర పర్యటన ద్వారా ప్రత్యక్ష అనుభవంతో ఎక్కువ విజ్ఞానాన్ని పొందుతారని అన్నారు.విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రంతో పాటు హార్టికల్చర్ సెంటర్ ను సందర్శించి శాస్త్రవేత్తలను తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతి, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు మహమ్మద్ అఫీజ్, సుభాష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నడి కూడ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం.





**టీవీఎస్ ఎక్సెల్ ను ఢీ కొట్టి కూలీల వాహనం బోల్తా..**
**వాహనంలో 30 మంది కూలీలు..**
**ద్విచక్ర వాహనదారుడికి మరియు 15 మంది కూలీలకు తీవ్ర గాయాలు..**
**గాయాల పాలైన కూలీలను వాహన దారుడిని ఎంజీఎం కు తరలింపు..**
**పెట్రోల్ బంక్ యజమాని డివైడర్ తొలగించడమే ప్రమాదానికి ప్రధానకారణం.**
**పోలీసులకు సమాచారం తెలుపకుండానే గుట్టు చప్పుడు కాకుండా వాహనం తరలింపు. ..**
**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై రమేష్. .**

నడి కూడ మార్చి 12 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ గ్రామ శివారు పెట్రోల్ బంక్ ఎదురుగా పరకాల నుండి నడికుడ వైపు వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని అదే వైపు వస్తున్న టాటా ఏసీ కూలీల వాహనం ఢీ కొట్టి కూలీల వాహనం పల్టీ కొడుతూ బోల్తాపడడం జరిగింది. వాహనంలో 30 మంది కూలీలు కలరు. కూలీలందరూ తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది.

టీవీఎస్ ఎక్సెల్ పై ఉన్న వ్యక్తి నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. కూలీలందరూ కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించడం జరిగింది. కూలీలందరూ పరకాల మండలం మలకపేట గ్రామంలో మిర్చి పనికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది . గాయాల పాలైన వారిని 108 సహాయంతో ఎంజీఎం కు తరలించడం జరిగింది. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. అని తెలిపారు టాటా ఏసీ వాహనదారులు కూలీల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పరిమితికి మించి కూలీలను తరలిస్తూ ప్రమాదపు ఒడిలో పడేస్తూ కూలీల ప్రాణాలను తీస్తున్నారని వాహనదారులపై అధికారులు చర్యలు చేపడితేనే కూలీల ప్రాణాలను రక్షణ కలుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అదే కాకుండా నడి కూడ గ్రామ శివారు పెట్రోల్ బంక్ ఎదురుగా పెట్రోల్ బంక్ యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా డివైడర్ తొలగించడంతో ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగు చున్నాయి పలువురు వాహనదారులు వాపోతున్నారు. సంఘటన స్థలానికి పరకాల ఎస్ఐ రమేష్ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

**కూలీలను పరిమితికి మించి వాహనాలలో ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ క్రాంతి కుమార్...**

పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో టాటా ఏసీ వాహనదారులు ఆటో వాహనదారులు వాహనాలలో పరిమితికి మించి కూలీలను కానీ ప్రయాణికులను గాని తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవని వాహనాలను సీజ్ చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎవర్ని ఉపేక్షించేది లేదు అని తెలియజేశారు. నడికుడ గ్రామ శివారులో కూలీల వాహనం బోల్తా పై దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు

# గ్రామాల అభివృద్దే ప్రధాని మోడీ లక్ష్యం



**- దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు**
**- గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం**
**- ఇంటర్నల్ సిసి రోడ్డుకు మండలానికి కోటి 17 లక్షల రూపాయలు మంజూరు చేసిన బండి సంజయ్**

కమలాపూర్ మార్చ్ 12 మేజర్ న్యూస్ సూర్య :- దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పల్ గ్రామంలో 30 లక్షలతో ఇంటర్నల్ సీసీ రోడ్డు నిర్మాణానికి అశోక్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ గతంలోనే బండి సంజయ్ ఎంపీ నిధుల కింద మండలానికి కోటి 17 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధత వల్ల నిలిచిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ మట్టి కరిపిస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ గడ్డమీద భారతీయ జనతా పార్టీ విజయ పతాకం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారి సుధాకర్,మాజీ వార్డ్ సభ్యులు చిట్టి సుందరయ్య, దండబోయిన శ్రీనివాస్, మేడిపల్లి రాజు, ర్యాకం సదానందం, పోతిరెడ్డి శంకర్, మేడిపల్లి రాజేందర్, పోలు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ,నాగేశ్వర్ రావు...



కేసముద్రం, మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బడి తండాకు చెందిన భూక్యా జగన్ నాయక్ వివాహం గూడూరు మండలం, రాజన్న పల్లి గ్రామపంచాయతీలోని కాలనీ తండకు చెందిన లావణ్యతో బుధవారం జరుగగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ,నాగేశ్వర్ రావు దంపతులు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి,నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండి. తాజోద్దీన్,తోట అఖిల్,కన్నెబోయిన శ్రీనివాస్,ఎండీ రఫీ, కోదండ పాణి,పాల ముకేష్,భూక్యా అరుణ్, ఎండీ సమీర్, కే.హరి కృష్ణ,రాజేష్,కిరణ్, రాజశేఖర్,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కాలేరు నరహరి ఇటీవల మృతి చెందగా బుధవారం ఆయన దశదినకర్మలో గ్రామ బీఆర్ఎస్ శాఖ, నరహరి బాల్యమిత్రులు 32వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు..



కేసముద్రం,మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో రిలే నిరవధిక దీక్షలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు వల్లందాస్ మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మామిళ్ల ప్రేమ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము యాకయ్య మాదిగ,దుర్గం ఆకాష్ మాదిగ ,గుజ్జునూరి నవీన్ మాదిగ ,కొమ్ము రాధా, కొమ్ము బొందమ్మ, పందుల అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరిన హసన్పర్తి 66వ డివిజన్ యువత

హసన్పర్తి, మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి 66వ డివిజన్ భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బుధవారం ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సమక్షంలో యువత భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీలో చేరిన యువత కు స్వాగతం పలికి పార్టీ క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. యువత పార్టీ కోసం పని చేస్తే వారికి తప్పక మంచి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, రైల్వే బోర్డ్ మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు తాళ్ల శ్యాము, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, ఉప్పుల సురేందర్, శీలం బిక్షపతి, కుంభకర్ సాయి, నంద రవితేజ పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు పెద్దమ్మ సుమంత్, పెద్దమ్మ



అఖిల్, పెద్దమ్మ రంజిత్, నానే సందీప్, గోనెల గట్టు స్వామి, కట్ల వెంకటేష్, పిట్టల రోహిత్, కుక్కల క్రాంతి, వల్లాల సుజిత్, దానోతుల కిరణ్, పెద్దమ్మ గణేష్, బండి అగ్నివేశ్, కత్తెర్ల మణికంఠ, పెద్దమ్మ రోహిత్,సానబోయిన అక్షిత్ దేవ్ తదితరులు పార్టీలో చేరారు.

# పదవ తరగతి విద్యార్థులకి పరీక్షా పాడ్స్ పంపిణి




హసన్పర్తి, మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి నగరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకి మేకల వంశవేదిక అధ్యక్షుడు యుగేందర్ ఆద్వర్యంలో బుధవారం హసన్పర్తి ప్రభుత్వ పాఠశాలలో బాల, బాలికలకి పరీక్షపాడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ హసన్పర్తి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ హాజర్కైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. విద్యార్థులకి ఉడుతాభక్తిగా నూతన ఉత్సాహాన్ని కలుగచేస్తు 10వతరగతి విద్యార్థులకి మంచి ప్రోత్సాహాన్ని అందించిన మేకల వంశవేదిక సభ్యులని అభినందించారు. విద్యార్థులు మంచి గ్రేడ్ మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకి మంచి పేరుసాదించి ఉన్నతమ్మైన విద్యార్థులుగా అందరిమన్ననలు పొంది ఆదర్శంగా నిలువాలని వారు కోరారు. పాఠశాలలకి,విద్యార్థులకి నా వంతు సహాయసహకారలు అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సుమాదేవి, విజయలక్ష్మీ, ఫిజికల్ డైరక్టర్స్ ఉపాధ్యాయులు శీలం పార్ధసారధి, వాసుదేవరావు, బోనగిరి రాములు, ఎన్.ఎస్ ఫౌండేషన్ సభ్యులు గోడిశాల రవిప్రసాద్, ఇమ్మడి రాజేందర్, పుల్ల నరేష్, జన్ను సంతోష్, వేల్పుల సాయి, మేకలవంశవేదిక ప్రదాన కార్యదర్శి హరిశంకర్, కోశాధికారి శోభన్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి సిద్దార్థ, కార్యవర్గ సభ్యులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఉపకులాల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి




## ఎం ఎస్ పి. సీనియర్ నాయకుడు ఆరేపల్లి పవన్ మాదిగ

హసన్పర్తి, మార్చి 12, మేజర్ న్యూస్ (సూర్య).ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి రెవెన్యూ ఆఫీసు ముందు బుధవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నవి. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరేపల్లి పవన్ మాదిగ ప్రారంభించి మాట్లాడుతూ..ఆగస్టు 4న నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణను స్వాగతించి వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు కు ప్రత్యేక ఆర్డినెరసి చట్టాన్ని తెచ్చి మాదిగలకు, ఉప కులాలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మాలల ఒత్తిడికి తలొగ్గి అత్యంత ప్రాధాన్యం కలిగిన గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్3 తో పాటు అనేక ఉద్యోగాలలో మాలలకు దోచి పెట్టే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుంది. తన ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో గాంధేయ మార్గంలో మాదిగ విద్యార్థులు నిరాహార దీక్షలు చేస్తుంటే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి నియంత పాలన కొనసాగిస్తున్నాడ న్నారు. రాబోవు స్థానికల సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు మరియు ఉప కులాలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లోనే శాస్త్రీయంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చట్టం చేసి ప్రకటించిన ఉద్యోగ నియమా కాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపిన ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు, కొయ్యడ మల్లేష్ మాదిగ సంఘీభావం ప్రకటించారు.దీక్షలో పాల్గొన్నవారు రాజారపు బిక్షపతి మాదిగ ఎం.ఎస్పి. జిల్లా ఉపాధ్యక్షులు నమిండ్లసూర్యం మాదిగ జిల్లా నాయకులు సందెల యాదగిరి మాదిగ ఎం ఎస్ పి మండల కన్వీనర్ తాళ్ల సంపత్ మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు వెల్తూరి మహేష్ మాదిగ,నదునూరి గోపి మాదిగ,నమిండ్ల ప్రసాద్ మాదిగ, మేకల మహేందర్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ, వంశీ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




తరిగొప్పుల మార్చ్ 12 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం పట్ల ఎంతో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులుఆనందాన్ని అనుభవించారు ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ ఒక్కరోజు బోధన చేయడం కోసం ఇంతగానో సాధన చేసామని అలాంటిది మాకు ప్రతినిత్యం బోధన చేయడం పట్ల ఉపాధ్యాయులు ఇంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని విషయాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించు మండల ఎంఈఓ జానకి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తామని వారు తెలిపారు ఉపాధ్యాయులైన వేళ వారిలో ఉన్న ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తూ ఇలాంటి మరెన్నో మరెన్నో చేసి ఉపాధ్యాయుల మన్ననలను పొందాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రపంచంలో అంబేద్కర్ జీవిత చరిత్ర గొప్పది

### అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేయడం సంతోషం

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





వరంగల్ ప్రతినిధి మార్చి12 మేజర్ న్యూస్(సూర్య)ప్రపంచంలో అంబేద్కర్ జీవిత చరిత్ర గొప్పది అని వరంగల్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ ఏసీ రెడ్డి నగర్ పరిధిలో విగ్రహ కమిటీ అధ్యక్షులు రేణుకుంట్ల శివ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం వారు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమానికి వారు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో అతను మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని చూడడం అభినందనీయమని అన్నారు. అలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి అంబేద్కర్ వలన ప్రత్యేక స్థానముందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలు వేసారని తెలిపారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ కృషి ఎంతో ఉందన్నారు. అతని ఆలోచన లను ఈ విధంగా గుర్తు చేసుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం.





### తహశీల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్.

నర్సింహులపేట మార్చి 12 సూర్య మేజర్ న్యూస్. ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని తహశీల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు, అతిథులుగా ఎంపీడీఓ యాకయ్య, ఎస్ఐ మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక,ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 92 మందికి పరీక్షలు చేయగా 42 మంది ని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి , ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి, ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ లు వెంకటలక్ష్మి, జ్యోతి, సరస్వతి,ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి, తుల్సా నాయక్,సతీష్ , సంధ్య, మంజుల, శిరీష, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రబెల్లి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



దేవరుప్పుల మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు – ఉషమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. పార్టీ కార్యకర్తలు మండల వ్యాప్తంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య జేరిపోతుల సాయిలు ఆలకుంట్ల యాదగిరి కూతాటి నర్సింహులు మైదం జోగేష్ చింత సోమయ్య గోపాల్ దాస్ మల్లేష్ నీలారపు వేణు తోటకూరి కిష్టయ్య బస్వ వెంకన్న చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య శీల తిరుమలేష్ మేకపోతుల నర్సింహులు బానోత్ నవీన్ నాయక్ చింత పరుశరాములు వంగ అర్జున్ రెడ్డిరాజుల అబ్బసాయిలు కారుపోతుల గిరి కాముని నరసింహస్వామి పలుసం నర్సింహులు పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా విద్యను బోధించి ఉపాధ్యాయ అనుభూతిని పొందిన విద్యార్థులు



### ఉపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు

### ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక....


నెల్లికుదురు మార్చి12మేజర్ న్యూస్(సూర్య) స్వయం పరిపాలనా దినోత్సవంలో విద్యార్థులు స్వయంగా విద్యను బోధించిఉపాధ్యాయ అనుభూతిని పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు అన్నారు. బుధవారంమండలంలోని శ్రీరామగిరి ఎంపీ యుపిఎస్ పాఠశాలలోస్వయం పరిపాలన దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. అనంతరంప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డీఈవోగా అక్షిత్ కుమార్,ఎంఈఓ గా వర్షిత్,హెచ్ఎం గా వెంకట సాయి,ఉపాధ్యాయులుగా శ్రీనాథ్,దివ్య,గంగోత్రి,శివశంకర్,యామిని,రమ్య,శివశంకర్,వర్షిత్,భాస్కర్,సాత్విక,అస్మా,భవ్య,దీపిక,అశ్వినిఉపాధ్యాయులుగా వ్యవహరించారని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండేలక్ష్యాన్ని ఎంచుకొనిఆ దిశగాలక్ష్య సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు విలియమ్స్, భాగ్యమ్మ,యాదగిరి,కవిత,శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి,సుధాకర్,మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 60ఫీట్ల రోడ్డుకు నామకరణ చేయాలి
## ఛత్రపతి శివాజీ మార్గంకు
## మొగ్గు చూపుతున్న స్థానికులు
## ఆకుతోట ల్యాండ్ సర్వే కన్సల్టెన్సీ యజమాని రమేష్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్(సూర్య) అండర్ రైల్వే గేట్ ప్రాంతం శిరంగి రాజారాం తోట 60 ఫీట్ల రోడ్డు ప్రాంతానికి నామకరణ చేయాలని స్థానికులు ఆకుతోట ల్యాండ్ సర్వే కన్సల్టెన్సీ యజమాని ఆకుతోట రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం ప్రభుత్వం 60 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు.రోడ్డుకు నామకరణ చేయాలంటూ స్థానికంగా ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అందులో భాగంగా చత్రపతి శివాజీ మార్గం పేరును మెజార్టీ ప్రజలు సూచిస్తూ తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిరు. స్థానిక ప్రజల మనోభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని కార్పోరేషన్ అధికారులు స్థానిక 32 33 వ డివిజన్ కార్పొరేటర్లు చొరవ తీసుకొని ప్రజాభిప్రాయాన్ని రూపకల్పన చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికంగా ఉండే సామాజిక వేత్తలు వానిజ్య వ్యాపార వర్గాలు తమ వంతు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలో స్థానికులతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి రోడ్డు నామకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వివరించారు.

## అడవి పందులు చేసిన నష్టానికి ప్రభుత్వం సహాయం
## అందివ్వాలి- బాధితరైతుకోటగిరి గుంశావళి





నెల్లికుదురుమార్చి12 మేజర్ న్యూస్(సూర్య) అడవి పందులుచేస్తున్న నష్టానికిప్రభుత్వం వెంటనే సహాయం అందివ్వాలనిబాధితరైతుగుంశావళి అన్నారు.బుధవారంమండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందినరైతు కోటగిరి గుంశావళి మాట్లాడుతూ నాలుగుఎకరాలలోమొక్కజొన్న సాగు చేస్తున్నారనిమంగళవారం అర్ధరాత్రి ఎకరం నర వరకు మొక్కజొన్నచేనును అడవి పందులు ధ్వంసం చేశాయనిఅన్నారు. రెక్కాడితెగాని డొక్కాడని నేను వేలకువేలు పెట్టుబడులు పెట్టి,ఆరుగాలంకష్టపడినపంటచేతికి వచ్చే సమయంలోఅడవి పందులుపంటను పాడుచేసి నష్టాన్ని తెచ్చిపెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని కోరారు.

# వరల్డ్ కన్స్యూమర్ డే కార్యక్రమానికి డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు ఆహ్వానం



నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ భాస్కర్ పవార్



దేవరుప్పుల మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల15వ తేదీ శనివారం జరగబోయే వరల్డ్ కన్స్యూమర్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని బుధవారం డాక్టర్ చీకోటి ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు ను హైదరాబాద్ లోని వారి నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పలికిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ భాస్కర్ పవార్ బృందం. ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందించి వినియోగదారుల చట్టం 1986 డిసెంబర్ 24 న అమల్లోకి వచ్చిందని అన్నారు. వినియోగదారులకు చట్టపరమైన హక్కుల పట్ల అవగాహన లేక అనేక మంది నష్టపోతున్నారన్నారు. కాలం మారుతున్న కొద్ది ఆన్ లైన్ ట్రాన్సక్షన్స్, టెలీమార్కెటింగ్, సైబర్ మోసాలు ప్రపంచమంతటా జగరుతుందని జాతీయ జ్యూడిషల్ ప్రకారం దాదాపుగా 85 శాతం జిల్లా స్థాయిలో పెండింగ్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ ఎమ్.వీ.ఎల్ నాగేశ్వరావు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బి. బాలరాజ్ నేషనల్ స్పోక్ పర్సన్ హరి దత్త మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ మాడామోని చందు ఉమ్మడి జిల్లా చైర్మన్ మడుగు శివ శంకర్ జనరల్ సెక్రటరీ నరేందర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో





కమలాపూర్ మార్చ్ 12 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో గుండె బాబు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం 80 మంది కూలీలకు ఉపాధి హామీ పథకం లో పని కల్పించాలని అన్నారు. వేసవికాలం ప్రారంభం అయిన దృశ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని కూలీలు కొద్దిసేపు సేద తీరేందుకు నీడ సౌకర్యం ఉండేలా చూడాలని, మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలు కూడా పనులకు వచ్చేటప్పుడు తలకు ఎండ తగలకుండా క్యాప్ లేదా కర్చీఫ్ వెంట తెచ్చుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో ప్రథమ చికిత్స అందించడం కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు కనీసం 300 రూపాయల కూలి పడేవిధంగా ఉపాధి హామీ సిబ్బంది మార్కింగ్ ఇచ్చి వారితో రోజుకు కనీసం 6 నుండి 7 గంటలు పనిచేసే విధంగా చూడాలన్నారు. అనంతరం మాదన్నపేట గ్రామంలో ఈజీఎస్ కింద నిర్మిస్తున్న పౌల్ట్రీ షెడ్ కి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, మాజీ సర్పంచ్ చరణ్ పటేల్ పాల్గొన్నారు

## మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరథ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కొత్తవాడకు చెందిన దేవరుప్పుల మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరథ మాతృమూర్తి తోటకూరి బుచ్చమ్మ ఇటీవల మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్లి బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి దశరథ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అనంతరం మండలంలోని ధరావత్ తండా చింతబాయి తండాకు చెందిన ఆంగోతు రామ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య జేరిపోతుల సాయిలు ఆలకుంట్ల యాదగిరి కూతాటి నర్సింహులు మైదం జోగేష్ చింత సోమయ్య గోపాల్ దాస్ మల్లేష్ నీలారపు వేణు తోటకూరి కిష్టయ్య బస్వ వెంకన్న చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య శీల తిరుమలేష్ మేకపోతుల నర్సింహులు బానోత్ నవీన్ నాయక్ చింత పరుశరాములు వంగ అర్జున్ రెడ్డిరాజుల అబ్బసాయిలు కారుపోతుల గిరి కాముని నరసింహస్వామి పలుసం నర్సింహులు పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి



కమలాపూర్ మార్చ్ 12 మేజర్ న్యూస్ సూర్య :- విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ కి చెందిన ముప్పు కుమారస్వామి (50) భూమి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. బుధవారం ఉదయం సుమారు 8:15 నిమిషాలకు భూమి కౌలుకు తీసుకున్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు భూమి కౌలుకు తీసుకున్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా కరెంటు స్టార్టర్ దగ్గర పడిపోయి ఉండటంతో వెంటనే 108 సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఈసీజీ ఆధారంగా కుమారస్వామి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తన భర్త కరెంటు షాక్ కి గురై చనిపోయినట్లుగా రమ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లో చేరిక



పాలకుర్తి మార్చ్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం, వావిలాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాగాని.కర్ణాకర్,మండల యువజన నాయకులు సుధాగాని రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బి ఆర్ యస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ మరియు మండల,గ్రామ నాయకులు ఉన్నారు.

### నేడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

పాలకుర్తి మార్చ్ 12 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లాలో బోరు బావుల్లో నీరు లేక ,దేవాదుల కాలువ పిల్లకాలవల ద్వారా సక్రమంగా నీరు విడుదల చేయకపోవడం వల్ల జిల్లాలో అనేక పంట పొలాలు ఎండుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండిన పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గురువారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు జిల్లాలోని అన్ని మండలాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

### ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన యువకుడు



చెన్నారావుపేట మార్చ్ 12,మేజర్ న్యూస్ (సూర్య ):చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో విషాదం తోగరు విజయ్ పాల్ రెడ్డి (40) వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గర పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినాడు మృతుడికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. మృతుని భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## రెండవ రోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు





**- రిలే నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు**

కమలాపూర్ మార్చ్ 12 మేజర్ న్యూస్ సూర్య :- ఎస్సీ వర్గీకరణ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా రంగులు మార్చుతున్నారని కమలాపూర్ మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెండవ రోజు నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సుప్రీం కోర్టు లో పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి స్వాగతిస్తున్నామని చెప్పి వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని చరిత్రలోనే వర్గీకరణ చేసిన తొలి ముఖ్యమంత్రిగా ఉంటానని అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ ఆధారంగానే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి వర్గీకరణ అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాతి కోసం భావితరాల భవిష్యత్తు కోసం పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి చంద్రమౌళి మాదిగ, నాయకులు రాజు కుమార్ మాదిగ, పెర్క భాస్కర్ మాదిగ, జయరాజు మాదిగ, ముత్యాల అఖిల్ మాదిగ, మాట్ల శ్రీపాల్ మాదిగ, సాయి మాదిగ, సదానందం మాదిగ, అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో వారిని కలిసి మనోధైర్యం కల్పించిన మాజీ మంత్రి**

**సీఎం రేవంత్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులకు క్షమాపణ చెప్పి వెంటనే వారిని విడుదల చేయాలి.**

పాలకుర్తి మార్చ్ 12 మేజర్ న్యూస్ (సూర్య)అసెంబ్లీ సమావేశాలలో భాగంగా పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లను పాలకుర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఖండించారు. అరెస్టయిన సర్పంచులను పాలకుర్తి పోలీస్ స్టేషన్ కు ఆయన స్వయంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు.గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు,మాజీ జడ్పీటీసీలు సంవత్సరం నాలుగు నెలల నుండి బిల్లులు రాక అవస్థ పడుతున్నారని అన్నారు.మాజీ సర్పంచులు ఇంట్లో బంగారం కుదువ పెట్టిన డబ్బులతో అభివృద్ధి పనులు చేశారు.కేంద్రం నుండి వచ్చే నిదులు కూడా సంవత్సరం నుండి రావట్లేదు.గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రతి నెల 275 కోట్లు ఇవ్వాలిరాష్ట్రం, కేంద్రం నుండి ఒక్క పైసా కూడా ఇవ్వట్లేదు,గ్రామ పంచాయతీల నిర్వహణ చాలా దీనంగా ఉందని అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులు కూడ జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు.మిషన్ భగీరథ నీళ్లు మైంటైన్ చేయలేక బంద్ అయినాయి.దేవదుల నీళ్లు రాక రైతులు అవస్థలు పడుతున్నారు.మాజీ సర్పంచులు అక్రమంగా అరెస్ట్ చేసి వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవాన్ని తీసేస్తున్నావు.మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు హీనమైన చర్య అని అన్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి నీ బుద్ధి మార్చుకో?సర్పంచులను అరెస్ట్ చేయడానికి నీకు సిగ్గు ఉండాలి.సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వండి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లలకు పర్సంటేజ్ తీసుకొని వేళా కోట్ల బిల్లులు ఇస్తున్నావు. సర్పంచులవి అయిదు నుండి పది లక్షల లోపు బిల్లులు చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీటిసి పూస్కూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు కల్వల భాస్కర్ రెడ్డి, నకీర్త యాకయ్య, ఇమ్మడి ప్రకాష్, బాలు నాయక్, దేవా నాయక్, మరియు నాయకులు కారుపోతుల వేణు, కడుదుల కరుణాకర్ రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, మహేందర్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి**

**- శివాలయం మరిపెడ బంగ్లాలో అన్నదానం**



మరిపెడ,మార్చి 12,మేజర్ న్యూస్(సూర్య):దైవానుగ్రహం ఎల్లప్పుడు అందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ రెడ్డి అన్నారు.బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి సహిత శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామివారి 16 రోజుల పండుగ సందర్భంగా ఆలయ అర్చకులు బుక్కమఠం నవీన్ ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి నూకల అభినవ్రె డ్డి,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు.ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు.స్వామివారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ అలువాల ఉపేందర్,గౌరవ సలహాదారులు మెంచు అశోక్ కుమార్,శివ శంకర్, తల్లాడ రంగయ్య,ధరావత్ వెంకన్న,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు. -

# నూకల శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వ విప్,ఎంపీ నివాళి

### - కుటుంబ సభ్యుల పరామర్శ, శ్రీ రంగారెడ్డిని ఓదార్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్,ఎంపీ బలరాం నాయక్



మరిపెడ,మార్చి 12,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది.నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి(84) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో మంగళవారం పరమపదించారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, మానుకోట ఎంపీ బలరాం నాయక్ బుధవారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి,పెండ్లి శ్రీనివాసరెడ్డి,రామ సహాయం రఘునందన్ రెడ్డి, తదితరులున్నారు.

# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

### హనుమకొండ రూరల్ డిఈ సామ్యా నాయక్



భీమదేవరపల్లి, మార్చి 12(మేజర్ న్యూస్ సూర్య):రైతుల విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, పరిష్కరించేందుకు పొలంబాట పట్టినట్లు హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం ఆయన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏమైనా సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మత్తులు చేయవద్దని, విద్యుత్ సిబ్బందికి తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి రైతు అధికారికంగా కనెక్షన్ తీసుకొని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు పొలాల్లోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని తద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రాల వద్ద పలు విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రాజేశ్వరరావు, ఏఈ లక్ష్మణ్ నాయక్, విద్యుత్ సిబ్బంది లక్ష్మణ్ నాయక్, విజయ్ కుమార్, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం











మహబూబాబాద్ టౌన్, మార్చి 12, మేజర్ న్యూస్(సూర్య):వాసవి కపుల్స్ క్లబ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్.సి. కన్వెన్షన్ హాల్ నందు అధ్యక్షులు నాళ్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం మరియు నూతన కార్యవర్గ ఎన్నికఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా|| భూక్యమురళినాయక్-ఉమా ఇంటర్నేషన్ వైస్ ప్రెసెడెంట్ వాసవియన్ మాలె యోగీశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది. వైస్ గవర్నర్ రామ ఉపేందర్ నూతనంగా ఎన్నికైనమహబూబాబాద్ వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాళ్ల వేణుగోపాల్ మరియు సెక్రెటరీగా ఎన్నికైన జంగాల విజయ్, వనమాల సురేష్ ట్రెజరర్లుగా ప్రమాణ స్వీకారం చేయించనైనది.అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో‘ముందుండే స్త్రీ యొక్క ఔన్నాత్యాన్ని చాటిస్తూ వారి గొప్పతనాన్ని కీర్తించడం జరిగినది. అలాగేమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క రోజువారి జీవితాన్ని ప్రక్కన పెట్టి వారు సరదాగావివిధ ఆట, పాటల్లో పాల్గొనడం చూసి చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇంటర్నేషన్ వైస్ప్రెసెడెంట్ వాసవియన్ మాలె యోగీశ్వర్ మాట్లాడుతూ వాసవి కపుల్స్ క్లబ్ గత 20 సంవత్సరాలుగాఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కీర్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాళ్లవేణుగోపాల్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికిసిద్ధంగా ఉన్నామని మరియు మహబూబాబాద్ పట్టణంలో తన ఆధ్వర్యంలో రెండు మహాత్మాగాంధీవిగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే అనుమతి కోరడం జరిగినది, ఇందులకు కూడా అనుమతించడమైనది. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన స్థానిక మహిళలుసుమారుగా 700 మంది వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆట, పాటలు మాలె సునితఆధర్యంలో నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఎక్సైజ్ శాఖ నుండి మౌనిక, రూరల్ ఎస్ ఐ దీపక రెడ్డి మరియుఐకాన్ అవార్డు గ్రహీత సోమ సుమతి, వాసవిక్లబ్ కోఆర్డినేటర్లు ఇమ్మడి కృష్ణమూర్తి, వల్లాల రమేష్,బొల్లం శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కర్లపాటి హరి, సెక్రెటరీ వొల్లాల సాయి కృష్ణ, కోశాధికారి ఉపేందర్ మరియు వాసవి క్లబ్ సభ్యులు ఈగ శ్రీనివాస్, జంగాల సదాశివుడు, మాలె నవీన్, తల్లాడఅంబరీష, ప్రతాపని శ్రీధర్, జంగాల నర్సింహారావు, పల్లపోతుల లక్ష్మినారాయణ, శ్రీరంగం నవీన్,మాశెట్టి అంబరీష, బొడ్ల శ్రీనివాస్, తల్లాడ విజయ కుమార్, పెనుగొండ నలీన్, మాలె శ్రవణ్ కుమార్: ఇమ్మడి రవి, మాలె లక్ష్మణ్, జంగాల మంగపతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయడం జరిగినది.

# శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



దేవరుప్పుల మార్చి 12 మేజర్ న్యూస్ (సూర్య):దేవర్పుల మండలంలోని కడవెండి గ్రామ పరిధిలో గల శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఈనెల 14వ తేదీన నిర్వహించడం జరుగుతుందని బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నూరు రాంబాబు ఆలయ కమిటీ చైర్మన్ బీట్కూరి సంపత్ కుమార్ చారి ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్ది రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు గంగరబోయిన మల్లయ్య కార్యదర్శి బాషిపాక యాదయ్య డైరెక్టర్లు పోతన రాపోయిన వెంకన్న జీడీ ఎల్లయ్య గుమ్మడవెల్లి యాదగిరి జేరిపోతుల కిష్టయ్య సుడిగెల కొమురయ్య మైనాల రమేష్ ఎండి యాకూబ్ పాషా దరగాని శ్రీనివాస్ సలహాదారులు కాశబోయిన యాదగిరి బోనగిరి భాస్కర్ గ్రామస్తులు తదితరులు.

## బోలెరో బైక్ ఢీ..- ఇద్దరికి తీవ్ర గాయాలు

### - మరిపెడ పెట్రోల్ బంక్లోకి క్రాస్ అవుతుండగా ఘటన





మరిపెడ,మార్చి 12,మేజర్ న్యూస్(సూర్య):బోలెరో బైక్ ఢీ కున్న సంఘటనలో ఇద్దరికి తీవ్రయగాలయ్యాయి.ఈ సంఘటన మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్ (శ్రీరామ సర్వీస్ సెంటర్) వద్ద వరంగల్-ఖమ్మం హైవేపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్కు చెందిన నరేందర్, కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్పై మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్లోకి క్రాస్ అవుతున్నారు. ఈ క్రమంలో ఓ బోలెరో వాహనం హై స్పీడ్తో వరంగల్ నుంచి ఖమ్మం వైపుగా వెలుతు క్రాస్ అవుతున్న బైక్ను అదే స్పీడ్ ఢీకుంది.బైక్ పై ప్రయాణిస్తున్న నరేందర్. కుమార్ ఇద్దరికి తీవ్రగాలైయ్యాయి.మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.